ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇచ్చేశా నా హృదయం తీసుకో

చిత్రం: ఈ తరం మనిషి (1977)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ఇచ్చేశా నా హృదయం తీసుకో

ఎదలోపల పదిలంగా దాచుకో

అద్దంలా చూసుకో.. ముద్దల్లే వాడుకో

ఇచ్చేశా నా హృదయం తీసుకో

ఎదలోపల పదిలంగా దాచుకో

అద్దంలా చూసుకో.. ముద్దల్లే వాడుకో

ChimataMusic.com
Patha Patala Parnasala

ఇచ్చేశా నా హృదయం తీసుకో

ఎదలోపల పదిలంగా దాచుకో

చరణం 1:

చిగురువంటి చినదానికి చెంపలే సొంపులు

చిలిపికళ్ళ చినవాడితో చెలిమిలోన ఇంపులు

చేసుకునే బాసలు

ఊ ఊ ఊ ఉ..

చెరిగిపోని రాతలు

చేసుకునే బాసలు.. చెరిగిపోని రాతలు

చెప్పలేని ఊహలు.. చేయబోవు చేతలు

అహా.. హా హా హ.. లా లా లా

ఇచ్చేశా నా హృదయం తీసుకో
ఎదలోపల పదిలంగా దాచుకో

<u>చరణం 2:</u>

నిన్ను నన్ను కలిపిన ఈ కన్నులు
అవి ఎన్నటికీ కాస్తాయి వెన్నెలలు

నిన్ను నన్ను కలిపిన ఈ కన్నులు
అవి ఎన్నటికీ కాస్తాయి వెన్నెలలు

మన కౌగిలి పందిరిలో మల్లెలు
మన కౌగిలి పందిరిలో మల్లెలు

దినదినమూ చల్లుతాయి మరపురాని మమతలు

ChimataMusic.com
Patha Patala Parnasala

ఇచ్చేశా నా హృదయం తీసుకో
ఎదలోపల పదిలంగా దాచుకో

<u>చరణం 3:</u>

మన మధ్యన గాలికూడా ఉండనే ఉండదు
మనమంటే కాలమైనా పరుగిడనే పరుగిడదు

నువ్వు నా ఊపిరి
నేను నీ లాహిరి

నువ్వు నా ఊపిరి
నేను నీ లాహిరి

ఇద్దరమూ చూద్దాము ఆనంద హిమగిరి
అహా.. హా హా హ.. లా లా లా

ఇచ్చేశా నా హృదయం తీసుకో
ఎదలోపల పదిలంగా దాచుకో
అద్దంలా చూసుకో.. ముద్దల్లే వాడుకో

ఇచ్చేశా నా హృదయం తీసుకో
ఎదలోపల పదిలంగా దాచుకో

ChimataMusic.com
Patha Patala Parnasala